# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 70 | వరంగల్ | బుధవారం, 26 నవంబర్ 2025 | పేజీలు : 03




## ఎట్టకేలకు పంచాయతీ ఎన్నికలకు

# మోగిన నగారా

- ఎన్నికల షెడ్యూల్ తో అమల్లోకి ఎన్నికల కోడ్
- పల్లెల్లో మొదలైన ఎన్నికల సందడి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :**

పంచాయతీ ఎన్నికల నగర ఎట్టకేలకు మోగింది. ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల కమిషన్ ప్రకటించింది ఇప్పటికే రిజర్వేషన్లకు సంబంధించిన అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈసికి పూర్తి వివరాలు ఇవ్వడంతో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్ ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 11, 14 17 తేదీల్లో మూడు విడతల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. ప్రతి పేజ్ కి రెండు రోజుల వ్యవధి ఉంటుంది. ఈ రోజు నుంచి ఎన్నికల కోడ్ కూడా అమలులోకి వస్తుందని ఎన్నికల కమిషనర్ రాణి కుముదుని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన రాష్ట్ర సంఘం.. కోడ్ వెంటనే అమలులోకి వచ్చిందని తెలిసింది. ఫేజ్ వన్ లో నవంబర్ 27 నుంచి నామినేషన్ల సేకరణ 11న పోలింగ్, ఫేజ్ టు లో నవంబర్ 30 నుంచి నామినేషన్ల స్వీకరణ డిసెంబర్ 14న పోలింగ్, ఫేజ్ త్రీ లో డిసెంబర్ 3 నుంచి నామినేషన్ల స్వీకరణ డిసెంబర్ 17 పోలింగ్ జరగనుందని అధికారిని వెల్లడించారు.




### మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు

పాలకుర్తి వాణి, జనగామ: జనగామ జిల్లాలోమొత్తం 280 గ్రామపంచాయతీలు, 2534 వార్డులకు మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి దశలో చిల్పూరు, స్టేషన్ ఘన్పూర్, రఘునాథపల్లి, జఫర్ గఢ్, లింగాల ఘనపురంలోని 110 జీపీలకు ఎన్నికలు జరుగనున్నాయి. 2వ దశలో జనగామ, నర్మెట్ట, తరిగొప్పుల, బచ్చన్నపేటలోని 79 జీపీలకు, 3వ దశలో దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలంలోని లోని 91 పంచాయతీలకు జరుగనున్నాయి. షెడ్యూల్ విడుదలతో ఎన్నికల కోడ్ అమల్లోకి రాగ.. పల్లెల్లో సర్పంచ్ ఎన్నికల సందడి మొదలైంది.



## సమాజ అభివృద్ధిలో

# మహిళలే కీలకం

- వరంగల్ ఎంపీ కడియం కావ్య
- మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ


3 లో






2 లో


## మహిళలను కోటీశ్వరులు చేయడమే

# ప్రభుత్వ లక్ష్యం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- స్వయం సహాయక సంఘాలకు రూ. 6.73 కోట్ల వడ్డీ లేని అందజేత

పాలకుర్తి వాణి | 2 | epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | బుధవారం, 26 నవంబర్ 2025

# మహిళలను కోటేశ్వర్లను చేయాడమే ప్రభుత్వ లక్ష్యం : యశస్విని రెడ్డి

### స్వయం సహాయక సంఘాలకు రూ. 6.73 కోట్లు వడ్డీ రహిత రుణాలు పంపిణీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మహిళలను కోటేశ్వర్లను చేయాలని లక్ష్యం ప్రభుత్వ ధ్యేయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి అన్నారు. జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని మహిళ సమైక్య భవనం ప్రాంగణంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రుణాల చెక్కులను మహిళలకు అందజేశారు. పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని 2410 స్వయం సహాయక సంఘాలకు మొత్తం రూ. 6 కోట్లు 73 లక్షల విలువైన రుణాలను ఎమ్మెల్యే గారు పంపిణీ చేశారు. భారీ ఎత్తున నిధులు మంజూరవడంతో మహిళలు చిన్న వ్యాపారాలు, ఆదాయోపాధి కార్యక్రమాలు మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం లభించనుంది. అనంతరం, మహిళల శక్తీకరణకు సంకేతంగా ఇందిరా మహిళ శక్తి చీరలను కూడా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. చీరలు అందుకున్న మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా *ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు హృదయ భాగమని, మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం, రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వడ్డీ రహిత రుణాలు, ఉపాధి అవకాశాలు, వివిధ సంక్షేమ కార్యక్రమాలు ఎంతో ప్రయోజనం చేకూరుస్తున్నాయని పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి మహిళ స్వావలంబిగా ఎదగడానికి అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.కార్యక్రమంలో తహసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో వేదవతి, మండల అధికారులు, మహిళా సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.









## ప్రజల ఆశీర్వాదంతో స్థానిక ఎన్నికల్లో

# కాంగ్రెస్ విజయం

### కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

### ఆహ్వానించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయకేతనం ఎగురవేయటం ఖాయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.స్థానిక ఎన్నికల వేళ రాజకీయంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్న సందర్భంలో, కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నామాల చంద్రకళ, నామాల ఉదయ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి సమక్షంలో జరిగిన సమావేశంలో, ఇద్దరు నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ విజయపథంలో సాగుతుందనీ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు గ్రామస్థాయిలో విస్తృత ప్రజాభిమానాన్ని సంపాదిస్తున్నాయనీ అన్నారు. పార్టీ పట్ల పెరుగుతున్న విశ్వాసం కారణంగానే బీఆర్ఎస్ నుంచి అనుభవజ్ఞులు, సీనియర్ నాయకులు కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తున్నారని వెల్లడించారు.నామాల చంద్రకళ, నామాల ఉదయ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందని, ప్రజల సమస్యలను తీర్చడంలో ఆమె చూపుతున్న కృషి తమను ఆకట్టుకుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సేవల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని కొత్తగా చేరిన నాయకులను అభినందించారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగాలి

### వనిత టీ స్టాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :**పాలకుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి వనిత టీ స్టాల్ ను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతకు, గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధిని అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పలు సంక్షేమ పథకాలలో ఇందిరా మహిళ శక్తి ముఖ్యమైన భాగమని పేర్కొన్నారు. మహిళలు స్వయం ఆధారితులుగా ఎదగాలి, చిన్న వ్యాపారాలను అభివృద్ధి చేసుకుని కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపర్చుకోవాలని ప్రోత్సహించారు. వనిత టీ స్టాల్ ప్రారంభం ద్వారా స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు పెరిగి, మండల కేంద్రానికి మరింత సేవలు అందుతాయని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. మహిళలు ముందుకు వస్తే సమాజం అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తుందని వారు అన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో వేదవతి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమార్ స్వామి గౌడ్, యా కాంతరావు, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, గా దే పాక భాస్కర్, DRDA PD , మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చాయ్ భలేగా ఉంది : ఎమ్మెల్యే

పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ప్రారంభించిన అనంతరం అధికారులతో కలిసి చాయ్ తాగారు. చాయ్ చాలా రుచిగా ఉంది. ఇది నాణ్యతను పాటించాలి అని నిర్వాహకులకు సూచించారు.



# మహిళా సంఘాలకు రూ.304 కోట్ల వడ్డీలేని రుణాలు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** మినిస్టర్ క్వార్టర్స్ లో హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన 7 మండలాలకు స్వయం సహాయక సంఘాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ వడ్డీలేని రుణాలు పంపిణీ చేశారు. 7 మండలాల్లోని 5329 స్వయం సహాయక సంఘాలకు 5 కోట్ల 66 లక్షల 16 వేల రూపాయల వడ్డీ రుణాలు చెక్కులను అందించారు. హుస్నాబాద్ మండలానికి సంబంధించి 445 మహిళా సంఘాలకు 46 లక్షల రూపాయలు, అక్కన్నపేట మండలానికి సంబంధించి 754 మహిళా సంఘాలకు 85 లక్షల రూపాయలు, కోహెడ మండలానికి సంబంధించి 964 మహిళా సంఘాలకు కోటి 18 లక్షల రూపాయలు, చిగురు మామిడి మండలానికి సంబంధించి 821 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలు, సైదాపూర్ మండలానికి సంబంధించి 703 మహిళా సంఘాలకు 86 లక్షల రూపాయలు, ఎల్కతుర్తి మండలానికి సంబంధించి 775 మహిళా సంఘాలకు 74,42,00 రూపాయలు, భీమదేవరపల్లి మండలానికి సంబంధించి 867 మహిళా సంఘాలకు



85 లక్షల 16 వేల రూపాయల చెక్కులు అందించారు. ప్రభుత్వం వడ్డీలేని రుణాలు మంజూరు చేయడం పట్ల మహిళా సంఘాల హర్షం వ్యక్తం చేశారు. మహిళలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న వడ్డీలేని రుణాలు మహిళా సాధికారతకు అభివృద్ధికి దోహదపడుతున్నాయన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట డీఆర్డీవో జయదేవ్ ఆర్యా, కరీంనగర్ డీఆర్డీవో శ్రీధర్ , అడిషనల్ డీఆర్డీవో రవి కుమార్ , అడిషనల్ డీఆర్డీవో హన్మకొండ వెంకటేష్ , ఏంఎస్వోబి లు పాల్గొన్నారు.

పాలకుర్తి వాణి
3
epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | బుధవారం, 26 నవంబర్ 2025



# సమాజ అభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర

**పాలకుర్తి వాణి, జనగామ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్టేషన్ ఘనపూర్ లోని కన్వే న్షన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. స్వయం సహాయక సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని (7) మండలాలలో డిసెంబర్ 2023 నుండి జూలై 2025 వరకు నాలుగు విడతల లో 5621 సంఘాలకు 20.45 కోట్లు వడ్డీలేని రుణాలు విడుదల అయ్యాయన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ.. ఎప్పటికప్పుడు నిర్దేశిత కాలం లో ఇప్పటివరకు జిల్లాలో డిసెంబర్ 2023 నుండి జూలై 2025 వరకు నాలుగు విడతలుగా జిల్లాలో మొత్తం 9216 సంఘాలకు 30.53 కోట్లు మంజూరయాన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకన్న, డీఆర్డీఓ వసంత, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# కొనుగోలు ఆలస్యం కాకూడదు

■ **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**పాలకుర్తి వాణి, జనగామ:** చిల్పూర్ మండలం రాజవరం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. నిర్వాహకులు రిజిస్టర్ లను సరిగ్గా మెయింటైన్ చేస్తున్నారా లేదా అని కలెక్టర్ చెక్ చేసారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలనీ, వెంటనే ట్యాగ్ చేసిన మిల్లు లకు తరలించాలన్నారు. ఇప్పటివరకు 1644 మంది రైతులకు 3.21 కోట్ల రూపాయల బోనస్ డబ్బులు క్రెడిట్ అయ్యయన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పెద్దవంగర మండల BRS పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడుతూ..రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ అడ్డగోలు హామీలు ఇస్తుంది దీనిపట్ల అందరం జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఉందన్నారు. గడపగడపకు తిరిగి ఈ బోగస్ ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను వాళ్లకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారనీ రాష్ట్రంలో మొత్తం రాక్షస పాలన కొనసాగుతుంది సరైన పాలన లేదన్నారు. స్థానిక ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందనీ తెలిపారు. తొందర్లోనే కమిటీలు వేసి ప్రతి కార్యకర్తకి శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామన్నరూ. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయన్నారు.పార్టీ క్యాడర్ ,యూత్ సోషల్ మీడియా నాయకులు స్థానిక సంస్థలఎన్నికల్లో కష్టపడి పని చేసి మన సత్తాచాటాలనీ దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల బీఆర్ఎస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ముఖ్య నాయకులు, మండల నాయకులు రామచంద్రయ్య శర్మ, శ్రీరాంసుధీర్, ఐలయ్య, సంజయ్, శ్రీరామ్ రాము గ్రామ ఇంచార్జీలు, యూత్, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి ఉత్సవ కమిటీ నియామకం



పాలకుర్తి వాణి, నర్మెట : కొముర‌వెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంకు కొత్త ఉత్సవ కమిటీను ఎండోమెంట్స్ శాఖ 25 న నియమించిందని కమిషనర్ కార్యాలయం విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ కమిటీ పదవీకాలం 1012 2025 నుంచి 21032026 వరకు అమలులో ఉంటుంది. ఈ సందర్భంగా దేవస్థానంలో జరగబోయే 14 డిసెంబర్ కళ్యాణ మహోత్సవం, అనంతరం జరిగే జాతర బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు ఈ కమిటీ పర్యవేక్షణ బాధ్యతలు చేపడుతుంది.ఉత్సవ కమిటీ నియామకం తెలంగాణ చారిటబుల్ అండ్ హిందూ రీలిజియస్ ఇన్స్టిట్యూషన్స్ & ఎండోమెంట్స్ యాక్ట్, 1987 నిబంధనల ప్రకారం జారీ చేయబడింది. ఉత్సవ కమిటీ చైర్మన్ & సభ్యులు చైర్మన్ గా గంగం నర్సింహా రెడ్డి, సభ్యులు చికిరి కోమరయ్య, .మెరుగు నరేష్ గౌడ్,.పల్లె మహేష్, వంగరి వరలక్ష్మి, నంగునూరి సత్యనారాయణ, కటం శ్రీనివాస్, సర్ల లింగం, పయ్యావుల ప్రవీణ్ కుమార్ యాదవ్, అలుగల మల్లేశం, .బొచ్చు ఎల్లయ్య, గొరిగె రవి నియమించారు.

# విద్యార్థి ఎదుగుదలలో కౌమార దశ కీలకం

**విజయవంతంగా ముగిసిన లయన్స్ క్వెస్ట్ శిక్షణా శిబిరం**




**పాలకుర్తి వాణి,జనగామ :** విద్యార్థి ఎదుగుదలకు కౌమార దశ కీలకమని లయన్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ కౌన్సిల్ కార్యదర్శి లయన్ కుందూరు వెంకటరెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ జనగాం ఆబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల లయన్స్ క్వెస్ట్ ఉపాధ్యాయ శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సోమవారం ఉదయం పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు ప్రారంభించిన ఈ శిబిరంలో జనగామ పట్టణానికి చెందిన 9 పాఠశాలల నుండి 22 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నల్లగొండ నుండి వచ్చిన మాస్టర్ ట్రైనర్ లయన్ కొండపల్లి రేణుక రెండు రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. మంగళవారం సాయంత్రం ఏకశిల బిఇడి కళాశాల ప్రాంగణంలో లయన్స్ క్వెస్ట్ జిల్లా చైర్మన్ లయన్ కనుగంటి సుభాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శిక్షణ పొందిన పలువురు టీచర్లు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు లో మంచి పౌరులు గా రాణించుటకు తీర్చి దిద్దే ప్రక్రియ లయన్స్ క్వెస్ట్ ద్వారా నేర్చుకున్నామని అన్నారు. కౌమార దశలో విద్యార్థిని సత్సాంగత్యం వైపు ఆకర్షింప జేయగలిగితే లక్ష్యం నెరవేరినట్లేనని పలువురు ఉపాధ్యాయులు తమ స్పందన ద్వారా తెలిపారు. విద్యార్థులను ఆకట్టుకునే క్రమంలో తాము అనేక కొత్త విషయాలు తెలుసుకున్నా మని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ రకంగా మాట్లాడిన వారిలో శిక్షణ పొందిన టీచర్లలో ప్రమోద్, రజిత, ప్రభాకర్, జోసెఫ్, శ్రీకాంత్, కృష్ణవేణి, భాగ్యలక్ష్మి, మహమ్మద్ సోలేహం, ఎం. కవిత, లుంబనాయక్ తదితరులు ఉన్నారు. విద్యార్థులకు కావలసిన పాఠ్య పుస్తకాలు త్వరలో పంపిణీ చేస్తామని క్లాసులు నిర్వహించుటకు ఉపాధ్యాయులు సిద్ధపడాలని సమావేశంలో పాల్గొన్న ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ లయన్ ఎన్. సుధాకర్ రెడ్డి కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ లయన్ పుట్ట హరికిషన్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ లయన్ కె. రాజశేఖర్ రెడ్డి, జిల్లా జి ఎస్. టి కోఆర్డినేటర్ రేపూరి రమణారెడ్డి, క్లబ్ కార్యదర్శి పి. సురేశ్ కుమార్, కోశాధికారి లయన్ సుదగాని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మామునూరు సీఐగా శ్రీనివాస్ యాదవ్




**పాలకుర్తి వాణి, హన్మకొండ :** మామునూరు పోలీస్ స్టేషన్ సీఐగా ఈ శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సీఐ రమేష్ వీఆర్‌కు అటాచ్ చేశారు. 2012 బ్యాచ్‌కు చెందిన ఆయన జనగామ, రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ సీఐగా పని చేసి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఎస్సైగా నిస్సార్ పాషా రిపోర్టు చేశారు. ఇక్కడ ఎస్సైగా పని చేసిన కృష్ణవేణి సుబేదారికి బదిలీ అయ్యారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341